# బీసీ నేస్తం కేసీఆర్



- వెనుకబడిన వర్గాలకు బీఆర్ఎస్‌తోనే గుర్తింపు
- బీఆర్ఎస్‌ను కాపాడుకోవడం బీసీల బాధ్యత
- రాష్ట్రంలో గులాబీ పార్టీ గెలవడం చారిత్రక అవసరం
- బీసీలంతా కలిసికట్టుగా కారు గుర్తుకే ఓటు వెయ్యాలి
- 'నమస్తే తెలంగాణ'తో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర




నిజామాబాద్, నవంబర్ 8, (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ బతికున్నంత కాలం సీఎంగా ఉండాలని రాజ్యసభ సభ్యుడు, ప్రముఖ వ్యాపారవేత్త వద్దిరాజు రవి చంద్ర అన్నారు. ప్రాణాలకు తెగించి తెచ్చిన తెలంగాణకు కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడం ప్రస్తుత పరిస్థితుల్లో వెనుకబడిన వర్గాల ప్రజల చారిత్రక అవసరమని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే బీసీలకు సముచితమైన స్థానం దక్కిందని వివరించారు. బీసీలను రాజకీయ వస్తువుగా మాత్రమే గత పాలకులు చూశారన్నారు. కేసీఆర్ మాత్రం సమస్య లోతుల్లోకి వెళ్లి వెనుకబడిన వర్గాలను ఆదుకున్నారని చెప్పారు. ఇందుకోసం రాజీ లేకుండా అనేక సంక్షేమ పథకాలను తీసుకు వచ్చి మేలు చేశారని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి నేటి వరకు తీవ్ర నష్టాలు ఎదుర్కోవడానికి ముఖ్య కారకులు ప్రస్తుత కాంగ్రెస్, బీజేపీలేనని స్పష్టం చేశారు. అవే పార్టీలు తెలంగాణను ఉద్ధరిస్తామంటూ ప్రజల ముందుకు కల్లబొల్లి మాటలు చెబుతూ రావడాన్ని ప్రజలంతా గమనించాలని కోరారు. నిజామాబాద్ జిల్లాలో ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన పార్లమెంట్ సభ్యుడు వద్దిరాజు రవి చంద్రతో 'నమస్తే తెలంగాణ' ముచ్చటించింది. కేసీఆర్ పరిపాలనపై ఆయన అనుభవాలు, బీసీలకు జరిగిన మేలుపై ఆయన చెబుతున్న విశేషాలివీ...

**బీసీలు చెడును కోరుకోరు...**

మనం ఒకింటింకి వెళ్లి అన్నం తినొస్తేనే అన్నదాత సుఖీభవ అంటాం. బీసీలందరం ఒకరి సొమ్ము తినం.. ఒకరి చెడును కోరం. మనమంతా సమాజం మేలును కోరుకునేవాళ్లం. అందుకే మనకు లాభం చేసిన కేసీఆర్‌ను మద్దతు తెలపాలి. అన్నం పెట్టిన కేసీఆర్‌కు తిరిగి అధికారం అప్పజెప్పాలి. ఆయనే సీఎంగా రావాలని కోరుకోవాలి. కేసీఆర్ మల్లొక్క సారి సీఎం కావాలి. ప్రజల్లో పట్టున్న నేతలంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నారు. వేరే పార్టీలో జనంతో సంబంధం లేని వారే ఉన్నారు. వారితో భవిష్యత్తులో ప్రజలకు జరిగే మేలు అంటూ ఏమీ ఉండదు. వేరే రాష్ట్రాల్లో 20, 25 ఏండ్లు ముఖ్యమంత్రులుగా పని చేసిన వాళ్లున్నా రు. అంతకంటే ఎక్కువగా సీఎంగా పని చేసిన వారిని మనం చూస్తున్నాం. కానీ పదేండ్లలోనే... తెచ్చిన తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక వ్యక్తి కేసీఆర్. ఇలాంటి ముఖ్యమంత్రి దేశం లో మరెక్కడా లేరు. 25 ఏండ్లలో ఏ ముఖ్యమంత్రి చేయలేని పనిని కేవలం పదేండ్లలో 100 ఏండ్ల అభివృద్ధి చేసి చూపించారు. హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలిపారు. తెలంగాణ వచ్చిన్నాడు మన బడ్జెట్ విలువ రూ.లక్ష కోట్లు లోపే. అలాంటి తెలంగాణ రాష్ట్రాన్ని ఇప్పుడు మూడు లక్షల కోట్ల రూపాయల పైచిలుకు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టే స్థాయికి కేసీఆర్ తీసుకువచ్చారు. 2014కు ముందు ఉమ్మడి రాష్ట్ర బడ్జెట్ కూడా ఇంతగా లేదం టే అతిశయోక్తి కాదు. విజ్ఞులు, మేధావులు, బీసీ ప్రజలంతా ఆలోచన చేయాలి. ఎవరు మంచి చేశా రు. ఎవరి వల్ల కీడు జరిగింది. ఆలోచన చేసి ఈ ఎన్నికల్లో ఓటెయ్యాలి. బీఆర్ఎస్‌కు మద్దతు తెలపాలి.

**మండల కేంద్రాల్లో 50 పడకల దవాఖానలు చూశామా?**

తెలంగాణ గతంలో ఎట్లుండే. దవాఖానల్లో అడుగు పెట్టే ధైర్యం చేసే వాళ్లమా. ఇప్పుడెట్లుంది తెలంగాణ. ప్రభుత్వ దవాఖాలన్నీ కార్పొరేట్ కన్నా మంచిగా అభివృద్ధి చెందింది నిజం కాదా. ఏనాడైనా మండల కేంద్రాల్లో 30 పడకలు, 50 పడకలు, 100 పడకల వైద్యశాలలను మనం చూశామా? సమైక్య రాష్ట్రంలో మండల కేంద్రాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకే దిక్కూమొక్కూ లేకుండేది. పీహెచ్‌సీల్లో వైద్యుల కొరత, మందుల కొరత తీవ్రంగా వేధించేది. అలాంటిదిప్పుడు వంద పడకల దవాఖానలు కోకొల్లలుగా కట్టించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే కాక మరెవ్వరికి ఉంది. పేదోళ్లకు ప్రాణం సక్కగా లేకపోతే ధైర్యంగా సర్కారు దవాఖానాకే వెళ్తున్నారన్నదే నిజం. కేసీఆర్ పరిపాలనలో వైద్య సాయం పొందుతున్న వారందరి మదిలోనూ కేసీఆర్ ఉన్నారని నేను నమ్ముతున్నాను. విద్యా, వైద్యారోగ్యంలో తెలంగాణ సాధించిన ఘనత చాలా గొప్పది. మొదటి ఐదేండ్ల టర్మ్‌లో ప్రాజెక్టులు నిర్మించారు. వివిధ పథకాలతో రైతుల కళ్లల్లో ఆనందం చూశారు. రెండో టర్మ్‌లో అంతకు రెట్టింపు సంక్షేమ పథకాలు తెచ్చారు. మౌలిక సదుపాయాలను కల్పించారు. పదేండ్ల క్రితం వడ్లు పక్క రాష్ట్రం నుంచి కొనుక్కునేది. ఇప్పుడు మూడు కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు తెలంగాణలో పండిస్తున్నారంటే అందుకు కేసీఆరే కారణం. పండించిన ప్రతి ధాన్యం గింజను కొని రైతులకు మేలు చేస్తున్నారు. రైతు లోకంలో సగానికి ఎక్కువ మంది చిన్న, సన్నకారు రైతులు. వీరంతా ఎక్కువ మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే. కేసీఆర్ ఏ పని చేసినా అది ఎస్సీ, ఎస్టీ, బీసీ మేలు కోసమే చేశారు.

## బీసీలంతా కలిసికట్టుగా బీఆర్ఎస్‌కే ఓటెయ్యాలి..

బీసీలంతా కలిసి కట్టుగా బీఆర్ఎస్ పార్టీకే ఓటెయ్యాలి. ఎందుకంటే సీట్లు ఇయ్యని పార్టీలకు ఎందికియ్యాలి. మనల్ని(బీసీలను)గుర్తించని పార్టీకి ఓటు ఎందుకెయ్యాలి. ఒకాయన బీసీలను సీఎం చేస్తానంటున్నారు. మీ పార్టీకి మీకున్న బీసీ అధ్యక్షుడిని పీకేశారు. బీసీని పీకేసి ఓసీకి పదవిని కట్టబెట్టారు. బీసీ ప్రధానిగా ఉన్న మీ హయాంలోనే మీ పరిధిలోనే బీసీలకు మంత్రిత్వ శాఖ లేదు. అధికారంలోకి రాలేమని తెలిసి బీసీలకు సీఎం పదవి అంటూ ఎర వేస్తున్నారు. ఇలాంటి మోసాలను ప్రజలు గమనిస్తున్నారు. బీజేపీకి బీసీలపై ఎలాంటి ప్రేమ లేదు. బీసీల అవసరాలేమి టో, వారికి ఏం చేయాలో ప్రధానికి తెలియదు. కనీసం ప్రణాళిక లేదు. 2001లో నాలుగు కోట్ల మంది ప్రజల చిరకాల కోరికను నెరవేర్చేందుకు కొద్దిమందితో కేసీఆర్ ఉద్యమ బాట పట్టారు. 14 ఏండ్ల పాటు పోరాటం చేసి ప్రాణాలు తెగించి రాష్ట్రాన్ని తీసుకు వచ్చారు. తెచ్చిన తెలంగాణను బంగారుమయం చేస్తూ అద్భుతమైన పాలనను అందిస్తున్నారు. దేశంలో, మిగిలిన ఏ రాష్ట్రంలోనే అమలు కాని విధంగా 24గంటల నిరంతర విద్యుత్ కేవలం తెలంగాణలో మాత్రమే రైతులకు అందిస్తున్నారు. కర్ణాటకలో రైతులకు కరెంట్ ఇస్తామని హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం నెలల వ్యవధిలోనే చేతులు ఎత్తేసింది. కర్ణాటకలో 6 నెలలకో రాజకీయ అనిశ్చితితో ముఖ్యమంత్రులు మారే పరిస్థితి వచ్చింది. తెలంగాణలో బీసీ సమాజానికి కొండంత అండగా కేసీఆర్ నిలిచారు. రాష్ట్రంలో సంపద పెంచి పేదలకు పంచడానికి కేసీఆర్ కృషి చేస్తున్నారు.

# అకాల వర్షం.. అన్నదాతకు కష్టం..

- పలుచోట్ల తడిసిన ధాన్యం..
- పిడుగుపాటుతో అంబోతు మృత్యువాత



ఇందల్వాయిలో తడిసిన ధాన్యం రాశులు



నిజామాబాద్ నగరంలో కురుస్తున్న వర్షం

ఇందల్వాయి/గాంధారి/ఖలీల్‌వాడి/మాక్లూర్/మోస్రా (చందూర్), నవంబర్ 8 : అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పలుచోట్ల ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వేళ గంట సేపు వర్షం దంచికొట్టింది. అకాల వర్షంతో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కోతకు సిద్ధంగా ఉన్న వరిసైతం నేలరాలిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షంతో మక్కజొన్న, సోయా పంటలను నూర్పిడి చేస్తున్న రైతులు ఇబ్బందులు పడ్డారు. ఇందల్వాయి మండలం చంద్రాయన్‌పల్లి పరిధిలోని గోల్యాతండాలో పిడుగుపాటుకు అంబోతు మృత్యువాత పడింది. మండల కేంద్రంలో పలుచోట్ల ఆరబెట్టిన ధాన్యం తడిసిముద్దయ్యింది. మాక్లూర్‌లో ధాన్యం కుప్పలను కాపాడుకునేందుకు తిప్పలు పడ్డారు.

# ఏసీబీ వలలో బాన్సువాడ సబ్ రిజిస్ట్రార్

బాన్సువాడ, నవంబర్ 8 : బాన్సువాడ సబ్ రిజిస్ట్రార్ లంచం తీసుకుంటూ బుధవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ప్లాట్‌కు సంబంధించి మ్యుటేషన్ కోసం డబ్బులు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని పాత బాన్సువాడకు చెందిన రుక్మిణికి ముగ్గురు కుమారులు ఉన్నారు. తల్లి పేరిట ఉన్న 250 గజాల ఓపెన్ ప్లాట్‌ను తమ పేరిట మ్యుటేషన్ కోసం సబ్‌రిజిస్ట్రార్ సతీష్‌ను సంప్రదించారు. దీనికి సబ్ రిజిస్ట్రార్ రూ.15వేలు లంచం డిమాండ్ చేశాడు. ఒక్కొక్కరి డాక్యుమెంట్‌కు రూ.5 వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అంత ఇచ్చుకోలేమని రుక్మిణి కుమారుడు ఉమామహేశ్వర్ ఒక్కో డాక్యుమెంట్‌కు రూ.3 వేల చొప్పున ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్నాడు. సబ్ రిజిస్ట్రార్ ఆ స్థలాన్ని అక్టోబర్‌లోనే రిజిస్ట్రేషన్ చేసినా మ్యూటేషన్ చేయకపోవడంతో విసిగిపోయిన ఉమామహేశ్వర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బుధవారం ఉదయం ఉమామహేశ్వర్ డబ్బులు తీసుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాడు. సబ్‌రిజిస్ట్రార్ డబ్బులను అంటెండర్ యూనుస్‌కు ఇవ్వాలని సూచించాడు. డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. సబ్ రిజిస్ట్రార్‌ను అదుపులోకి తీసుకున్నామని, కేసు నమోదు చేస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

# ఉమ్మడి జిల్లాలో 61 నామినేషన్లు దాఖలు

కామారెడ్డి/ఖలీల్‌వాడి, నవంబర్ 8 : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని తొమ్మిది అసెంబ్లీ నియోజక వర్గాలకు బుధవారం 61 నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. నిజామాబాద్ జిల్లా పరిధిలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 25 నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారులు తెలిపారు. ఆర్మూర్ సెగ్మెంట్ నుంచి అభ్యర్థిగా నారాయణపేట రాజేశ్ (స్వతంత్ర), పైడి రాకేష్ (బీజేపీ), బోధన్ సెగ్మెంట్ నుంచి వి.మోహన్‌రెడ్డి (బీజేపీ) పి.గోపికిషన్(శివసేన), ఎండి.యూసుఫ్(స్వతంత్ర), సయ్యద్ అస్గర్ (స్వతంత్ర), పి. రజితావాణి (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), మోసిన్ (ఎం–సీపీఐ), బాన్సువాడ సెగ్మెంట్ నుంచి కూనింటి రాము (స్వతంత్ర), కాసుల రోహిత్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), కాసుల బాలరాజ్ (కాంగ్రెస్), యెండల లక్ష్మీనారాయణ(బీజేపీ), డి.సుభాష్(స్వతంత్ర), షేక్ గౌస్ (స్వతంత్ర), గోపాల్ (ఎం–సీపీఐ) తోట శ్రీకాంత్ (ధర్మ సమాజ్ పార్టీ) నామినేషన్లు దాఖలు చేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి మౌలానా ఖాన్ (స్వతంత్ర), ఎండి జహీరుద్దీన్ (ఎంబీటీ), లక్క అశోక్(ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ), ధన్‌పాల్ సూర్యనారాయణ(బీజేపీ), ఫజల్ (కాంగ్రెస్) నామినేషన్లను దాఖలు చేశారు. నిజామాబాద్ రూరల్ సెగ్మెంట్ నుంచి గుగులోత్ బాలరాజు (స్వతంత్ర), బీబీ నాయక్ (స్వతంత్ర) అభ్యర్థులుగా నామినేషన్లు సమర్పించారు. బాల్కొండ నియోజకవర్గం నుంచి ఏలేటి అన్నపూర్ణ (బీజేపీ), పల్లికొండ నర్సయ్య (బీఎస్పీ) అభ్యర్థులుగా నామినేషన్ వేశారు. కాగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 62 నామినేషన్లు దాఖలయ్యాయి.

**కామారెడ్డి జిల్లాలో 36 దాఖలు..**

కామారెడ్డి జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో బుధవారం 36 నామినేషన్లు దాఖలు అయ్యాయని కలెక్టర్ జితేశ్ పాటిల్ తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గంలో ఇద్దరు అభ్యర్థులు రెండు సెట్ల చొప్పున నామినేషన్ల దాఖలు చేయగా, మరో 12 మంది అభ్యర్థులు ఒక్కో సెట్ చొప్పున నామినేషన్ దాఖలు చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి ఆరుగురు ఒక్కో నామినేషన్ దాఖలు చేశారు. జుక్కల్ నియోజకవర్గం నుంచి ఒక అభ్యర్థి 3 సెట్ల నామినేషన్లు వేయగా మరో ఏడుగురు ఒక్కో సెట్ చొప్పున నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. మొత్తం ఐదు రోజుల నుంచి 69 నామినేషన్లు దాఖలు అయ్యాయని అన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

CHANGE OF NAME

★ I'm SWAPNA VYAS, R/o. H.No. 6-22-686, Nizamabad District, TS, have Changed My Name as SAPNA VYAS, W/o. Pavan Vyas.

NT-320783

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

GST వర్తించును

సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.